కాల్పుల ఘటనలో ముద్దాయిలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-రాయచోటి : కాటిమాయ కుంట కాల్పుల ఘటనలో నిందితులను గుర్తించి వారిపై హత్య కేసు నమోదు చేయాలని దళితనాయకులు డిమాండ్ చేశారు. పౌరహక్కుల సంఘం ఉమ్మడి కడప జిల్లా ఆదివారం తెల్లవారు జామున రాయచోటి మండలం లో కాటిమాయకుంట మాధవరం మధ్య జరిగిన గుర్తు తెలయని వ్యక్తులు జరిపిన కాల్పుల సంఘటనలో హనుమంతు(45) సల్ల రమణ గాయపడిన సంఘటన పై పౌరహక్కుల సంఘం సంఘటన ప్రదేశానికి వెళ్లి రమణ భార్యను ,వారి బంధువులను, రిమ్స్ లో ఉన్న రమణ ను అడిగి వివరాలు సేకరించడం జరిగింది. వారు తెలిపిన వివరాల ప్రకారం వీరు సంబేపల్లె మండలంలో నామాల గుట్ట కు చెందిన వారు.పది రోజుల కింద వీరు కాటిమాయకుంటకు వచ్చి మేకలు మేపుకుంటూ ఉన్నారు.వీరు నిరుపేదలు. ఆదివారం తెల్లవారు జామున వారు యదావిధిగా పక్క పల్లెలు కు అడుక్కోవడానికి వెళుతుండగా పక్కనున్న గుట్ట లోనుంచి ఒక్కసారిగా కాల్పులు జరగడం తో మొదట గా హనుమంతు కింద పడ్డాడు,అతడిని లేపడానికి రమణ రావడంతో అతడికి గాయం కావడంతో ఒక్కసారిగా బయానికి గురి అయ్యారు.ఈ సంఘటనలో హనుమంతు చనిపోయారు,రమణ చికిత్స తీసుకుంటున్నారు. వీరిపై కాల్పులు జరిపిన వారు ఎంతటి వారైనా పోలీసులు నిష్పక్ష పాతంగా దర్యాప్తు చేసి నిందితుల ను గుర్తించి వారిపై హత్యానేరం కేస్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని -5లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 25, డిసెంబరు 2024 | 8 పేజీలు

నగరాభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

అధికార విపక్షాల వైఖరి మారకపోతే ప్రజాక్షేత్రంలో దోషులవుతారు: సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర- కడప రూరల్: గత కొద్ది రోజులుగా కడప నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో మేయర్ తో పాటు వేదికపై స్థానిక ఎమ్మెల్యేలకు కుర్చీలు వేయకుండా అవమానిస్తున్నారని ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆందోళనకు దిగడానికి వైసీపీ దుష్ట సాంప్రదాయాలేనని వైఖరి మార్చుకొని సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోతే ప్రజా క్షేత్రంలో దోషులుగా మిగిలిపోతారని మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేసి ఎన్నికల బరిలో ఉన్న ప్రత్యర్థులను బెదిరించి నామినేషన్లు చెల్లకుండా, బలవంతపు ఉపసంహరణలకు పాల్పడ్డారు అన్నారు. కడప నగరంలో 50 డివిజన్లకు గాను సగానికి పైగా ఏకగ్రీవం కావడం వెనుక గత ప్రభుత్వ అధికార దుర్వినియోగం ఉన్నదన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పాలకవర్గ సర్వసభ్య సమావేశానికి స్థానిక ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను వేదికపై కూర్చోబెట్టి దుష్ట సాంప్రదాయాలకు తెర లేపారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం మారడమే కాకుండా కడప నగరపాలక సంస్థతో ముడిపడి ఉన్న కడప, కమలాపురం నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అధికార టిడిపి కి చెందిన వారు కావడం, కడప నగరపాలక సంస్థ పాలకవర్గం వైసీపీకి చెందిన వారు కావడం భిన్న రాజకీయ ధ్రువాల మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గు మంటుందన్నారు. 3 లక్షల 75 వేల జనాభా గలిగిన కడప నగరంలో మౌలిక వసతులకు ఆమడ దూరంలో సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న మురికి వాడల ప్రజల గోడు పట్టకుండా, వేలకు వేలు పన్నులు చెల్లిస్తూ కనీసం వారానికి రెండు రోజులు కూడా త్రాగునీరందని ప్రాంతాల ప్రజలు పడుతున్న బాధలు పట్టించుకోకుండా, దినదినం పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రోడ్ల వెడల్పు పై దృష్టి సారించకుండా, దశాబ్దాల తరబడి పెండింగ్లో ఉన్న బుగ్గ వంక బ్యూటిఫికేషన్, పాత కడప చెరువు ట్యాంక్బండ్, సహమేరియా దర్గా, నాగరాజు పేట వద్ద వంతెన పనులు పూర్తి చేయకుండా కాలయాపన చేస్తూ వచ్చారన్నారు. కడప నగర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి అభివృద్ధికి కృషి చేయాలి. గత ప్రభుత్వంలో ఏర్పడిన పాలకవర్గం కాదనుకొని కడప నగర ప్రజలు మాధవి రెడ్డి కి ఓట్లేసి గెలిపించారన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నగర సమగ్ర అభివృద్ధికి అవసరమైన విధులు రాబట్టేందుకు కృషి చేయాలన్నారు. ఒకవైపు అధికారంలో ఉంటూ ఇంకోవైపు ఆందోళన చేయడం, మేయర్ ఇంటిపై చెత్త వేయించడం, మేయర్ కు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు వేయడం వంటి చర్యలను కడప నగర ప్రజలు హర్షించారన్నారు. ఇప్పటికైనా పాలకవర్గం ఎమ్మెల్యే సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోతే ప్రజా పోరాటాల ద్వారా ప్రజా క్షేత్రంలో దోషులుగా నిలబెడతామన్నారు. సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి, నగర సహాయ కార్యదర్శులు కేసీబాదుల్లా జి మద్దిలేటి ఏ ఐ టి యు సి లింగన్న పాల్గొన్నారు.

తండ్రి సమాధి వద్ద..

మాజీ సీఎం జగన్ నివాళి

- ముందస్తు క్రిస్మస్ ప్రార్థనల్లో జగన్ కుటుంబ సభ్యులు.

హాజరైన మాజీ ఎమ్మెల్యేలు, వైసీపీ నేతలు

విశాలాంధ్ర-వేంపల్లి : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద ఆయన తనయుడు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘనమైన నివాళులు అర్పించారు ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనేందు కు బెంగళూరు నుండి ప్రత్యేక హెలికాప్టర్లో నిన్న ఉదయం 11 గంటల ప్రాంతంలో ఇడుపులపాయ చేరుకున్నారు. వైయస్ జగన్ కు కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ,సుధీర్ రెడ్డి, దుగ్గాయపల్లి మల్లికార్జున్ రెడ్డి, లు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుండి నేరుగా వైయస్సార్ ఘాట్ వద్దకు చేరుకున్న వైఎస్ జగన్ తండ్రి సమాధి వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు అనంతరం వైయస్సార్ గాడ్ ఆవరణంలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల లు వేసి శ్రద్ధాంజలి -4లో

చింతువాండ్లపల్లె వెనుక జలాలను పరిశీలించిన జెసి అదితిసింగ్

విశాలాంధ్ర -అట్లూరు: అట్లూరు గ్రామపంచాయతీ లోని సోమశిల ముంపు గ్రామమైన చింతు వాండ్ల పల్లె గ్రామాన్ని మరియు గ్రామం చుట్టూ పంట పొలాల లో ఉన్న వెనుక జలాలను కడప జిల్లా జాయింట్ కలెక్టర్ -4లో

పేదలకో న్యాయం... పెత్తందారులకు మరో న్యాయమా?

- పేదల రేకుల రేకుల షెడ్లు తొలగించినట్లే ధనికుల నిర్మాణాలు తొలగించాలి

- న్యాయం చెయ్యాలంటూ రోడ్డెక్కిన బాధితులు

విశాలాంధ్ర-గాలివీడు: ఆర్అండ్బీ స్థలంలో నిరుపేదల నివాసాలు,రేకుల షెడ్లు తొలగించిన అధికారులకు అక్కడే ఉన్న భవంతులు కనిపించడం లేదా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. మంగళవారం మండలకేంద్రంలోని గేటు నాలుగురోడ్ల కూడలిలో నివాసాలు కోల్పోయిన బాధితులు న్యాయం చెయ్యాలంటూ రోడ్డెక్కారు.గత వారం సర్వే నంబర్ 2266 ఆర్ అండ్ బీ స్థలంలో అక్రమంగా నివాసం ఉన్నారంటూ రెవెన్యూ అధికారులు తమ నివాసాలను నిర్దాక్షిణ్యంగా నేలమట్టం చేశారని,అదే జాగాలో ధనవంతుల భవంతుల జోలికి మాత్రం వెళ్లడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పేదలకో న్యాయం పెత్తం దారులకు మరో న్యాయమా అంటూ ప్రశ్నిస్తూ తొలగిస్తే ఆక్రమణలో ఉన్న అన్ని నిర్మాణాలు తొలగించాలని లేదంటే దశాబ్దాలుగా నివాసముంటున్న తమ నివాసాలు తిరిగి తాము నిర్మించుకు నేందు అనుమతులు ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.ఆర్ అండ్ బీ అధికారులు ధనవంతులు ఇచ్చే మామూళ్లకు అమ్ముడుపోయి ఇలా ఏకపక్షంగా నిరుపేదల కడుపుకొడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే జిల్లా కలెక్టర్ ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి తగిన న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు.

మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగ ము లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న మొహమ్మద్ షకీబ్ కు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రము లోని అలీఘర్ లోని అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా లభించింది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. యాన్ ఎఫిసియెంట్ ఎంసెంబ్లీ డీప్ లెర్నింగ్ మోడల్ ఫర్ ఎస్టిమేషన్ అండ్ ఫోరేకేస్టింగ్ ఆఫ్ టైమ్ సిరీస్ డేటా అనే అంశంపై చేసిన పరిశోధనను గాను డాక్టరేట్ ను అందించినట్లు ఆయన అన్నారు. మొహమ్మద్ షకీబ్ ను కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ తదితరులు అభినందనలు తెలియజేసారు.

హమాలీ వర్కర్ల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర- మదనపల్లె : టమోటా మార్కెట్ యార్డ్ హమాలి వర్కర్స్ సంక్షేమే టిఎన్టీయుసి ప్రధాన లక్ష్యమని గౌరవాధ్యక్షులు యం.డి. గౌస్, అధ్యక్షులు వి.ఖాసీం లు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక నీరుగట్టువారిపల్లెలోని టమోటో మార్కెట్ యార్డ్ నందు ఎస్.టి.యం మండిలో టిఎన్టీయుసి హమాలి వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో యూనియన్ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నా రు. ఇందులో గౌరవా ధ్యక్షులుగా ఎస్.వి.యస్ మండీ యం.డి గౌస్, ముఖ్య సలహాదారులుగా ముసలికుంట నాగయ్య, అధ్యక్షులుగా వి.ఖాసీం, ఉపాధ్యక్షులుగా రామయ్య, ప్రధాన కార్యదర్శిగా షామీర్ రెహమాన్, కోశాధికారిగా ఖుషిద్ రెహమాన్, కార్యదర్శి గా శివ, కార్యవర్గ సభ్యులుగా వేణు, కె.షామీర్, ఎస్.అహమ్మద్,ఎస్.అసీఫ్, సుబ్బరాయుడు,బావాజాన్ లను ఎన్నుకున్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు విజయవంతం

విశాలాంధ్ర- సిద్ధవటం : క్రిస్మస్ పండుగ సందర్భంగా శ్రీ నలంద పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించామని పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాస్టర్ డేవిడ్ విజయానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వీరు మాట్లాడుతూ జీసస్ యొక్క జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం డిసెంబర్ 25వ తేదీన దేశవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారని వారన్నారు. జీసస్ యొక్క జీవన విధానము మరియు వారు ప్రజలకు చెప్పినటువంటి సూక్తులను వివరించారు. అలాగే కేక్ ను కూడా కట్ చేయడం జరిగింది. నలంద పాఠశాల విద్యార్థులు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులను ఆకట్టుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు లలిత ,బాబు, వైశాలి తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండాలి: సీఐ

విశాలాంధ్ర- సిద్ధవటం: ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబును తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా సత్కరించారు. మండలంలోని మాచుపల్లి గ్రామం చెందిన మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ మాజీ డైరెక్టర్ బాలిరెడ్డి తన కార్యాల యంలో మంగళవారంశాలవుతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంతత వాతావరణ ఉండేలా సహకరించాలని,సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని, అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు పల్లె ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఉచితంగా గృహ నిర్మాణాలు మాత్రమే రవాణా చేసుకోవాలని ఆయన సూచించారు.

భూ సమస్యలు పరిష్కారమే రెవిన్యూ సదస్సుల లక్ష్యం :తహశీల్దారు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: వ్యవసాయ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరిం చడమే రెవిన్యూ సదస్సుల లక్ష్యం అని తహశీల్దార్ ఎస్ మహబూబ్ చాంద్ పేర్కొ న్నారు. మంగళవారం గంగురాజుపోడు గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయం వద్ద జరిగిన రెవిన్యూ సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డారు.ఈ సంద ర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సదస్సులను ప్రవేశపెట్టిం దన్నారు.స్థానిక ప్రజలు ఇచ్చే ఆర్జీలను స్వీకరించి పరిశీలించి సంబం దిత విఆర్ఓ లను క్షేత్రస్థాయికి పంపించి విచారించి పరిష్కరిస్తామన్నారు ఏ సమస్యపైన ఆర్జీ ఇస్తున్నారో దానికి సంబంధించిన డాక్యుమెంట్లు అన్ని జత చేయాలని సూసించారు.అన్ని కరెక్టుగా ఉంటే ఆర్జీ తక్షణం పరిష్కరిస్తామన్నారు.ప్రజల నుండి వచ్చిన ఆర్జీలను స్వీకరించామన్నారు.ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.ఆర్ఐ లక్ష్మిదేవి, గంగురాజుపోడు సర్పంచ్ కస్తూరి రామ కృష్ణ, సూరపురాజుపల్లి సర్పంచ్ దొమ్మ రాజు సుబ్రమణ్యంరాజు(మణి రాజు), వ్యాయామ విశ్రాంత ఉపాధ్యాయులు గుంటుమడుగు శివశంకర్ రాజు, విఆర్ఓ రఘుపతి, విఆర్ఎ నాగరాజు, సచివాలయ సిబ్బంది, రైతులు రెవిన్యూ సదస్సులో పాల్గొన్నారు.

మాజీ సిఎంను కలసిన కొరముట్ల శ్రీనివాసులు

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందుల పర్యటన సందర్భంగా మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు,వైసిపి నాయకులు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి కి పూలబొకి అందజేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు. సార్ మీ ప్రోత్సాహమే మా బలం అని తెలపడంతో మాజీ ముఖ్యమంత్రి జగన్ శ్రీనివాసులు భుజం ను, రామిరెడ్డి ధ్వజారెడ్డి భుజంను తట్టి ప్రోత్సహించారు. రైల్వేకోడూరుకు గత వైభవాన్ని తీసుకు రావడానికి కృషి చేస్తూ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు.

కిషోరి వికాసంపై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-రామాపురం : కిషోరి బాలికలకు అన్ని విషయా లపై సంపూర్ణమైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని లక్కిరెడ్డిపల్లి సిడిపిఓ పద్మజ అన్నారు. స్థానిక ఎంపీడీవో సభా భవనంలో మంగళవారం కిషోర్ వికాసం పై అంగన్వాడి వెలుగు సచివాల యం సిబ్బంది. డ్వాక్రా శిక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోర్లకు అవసరమైన జ్ఞానం ఆత్మవిశ్వాసాన్ని అందించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని ఆమె సూచించారు. 11 సంవత్సరాల నుండి 18 సంవత్స రాల బాలికలకు వారి శరీరంలో వచ్చే మార్పులకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఆ టైంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే వారికి కలిగే ఇబ్బందులపై ఆమె సూచించారు. సరైన పౌష్టికాహారం కచ్చితంగా వారికి అందించాలి అలాగే ఎలాంటి పరిస్థి తుల్లో ఆ వయసులో వివా హాలు చేయ కూడదు అలా చేయ డం వల్ల వారి జీవనం విధా నంపై తీవ్రమైన ప్రభా వం చూపుతుం దన్నా రు. వారికి అవసరమైన ఆహారం లభించకపోతే తిరిగి వారికి పుట్టబోయే పిల్లలకు కూడా సరైన పౌష్టిక ఆహారం లభించక ఆరోగ్యం పరంగా అనేక సమస్యలతో పాటు రక్తహీ నత మొదలైనటువంటివి వ్యాధులకు గురై ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా డాక్టర్ జయ శ్రీ. అంగనవాడి సూపర్వైజర్లు సుజాత రెడ్డి. పద్మజ రాణి. హుస్సేన్ మ్మ.వైద్య సిబ్బంది. అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

రేషన్ షాపులకు దరఖాస్తు చేసుకోండి: తహసిల్దార్

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని 13 గ్రామపంచాయతీలు పరిధిలోని ఖాళీగా ఉన్న చౌక ధర దుకాణాల డీలర్లకు చేపట్టే శాశ్మిత ప్రతిపాదకన భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 30 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ రామాంజ నేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దరఖాస్తు చేసుకున్నా వారు స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి 30 సాయంత్రం 5 గంటలు లోపు అందజేయాలన్నారు. జనవరి 7న రాత పరీక్ష ఇంటర్వ్యూ కూడా ఉంటుందని అన్నారు. రిజర్వేషన్ కేటగిరీలో గువ్వల చెరువు హరిజనవాడ ఓసి (పి డబ్ల్యూ బి డి) సుగాలి బిడికి. బి సి. ("డి") కసిరెడ్డి గారి పల్లి ఓసి మహిళ.ఓబుల్ రెడ్డి గారి పల్లి బిసి.(డి) (భయ్యా రెడ్డి గారి పల్లి. బీసీ(బి) దూదేకులపల్లి(ఎస్సి) నల్లగుట్టపల్లి బిసి. (బి). మహిళ. సరస్వతి పల్లె (ఓసి) కొమ్మూరు వాండ్లపల్లి (ఓసి) మహిళ కొలిమివాండ్ల పల్లి (ఎస్సీ) మహిళ. పొలిమేరు పల్లి (ఓసి) రాచపల్లి బిసి. (ఎ) మహిళ. గంగనేరు (ఓసి) గొల్లపల్లి. (ఓసి) (పి.డబ్ల్యూ పిడి) హసనపురం 1. (ఎస్సీ) హసన పురం 2. (ఎస్ టి) మహిళా. చెరువు ముందరపల్లి (ఓసి) ఎర్రంగి వాండ్ల పల్లి. బీసీ(బి)మహిళ. ఏకిలపల్లి(ఓసి) కొండారెడ్డి గారి పల్లి (ఓసి) సురకవాండ్లపల్లి (ఎస్సీ) రాఘవ రెడ్డి గారి పల్లి(ఓసి) మహిళ. బండపల్లి. బిసి.(డి)మహిళ. బి రాచపల్లి. బీసీ(ఈ) మహిళ.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వయసు 18 నుంచి 40 సంవత్సరాలు మధ్య ఉండాలన్నారు డీలర్ షాపులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పాసై ఉండాలని అన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థు లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-రామాపురం : భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశమని ఆర్డిఓ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కల్పనాయని చెరువు. సచివాలయంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదసుకు ఆయన హాజరై మాట్లాడు తూ భూ సమస్యలు ఉన్నవారు ఫిర్యాదు చేస్తే వెంటనే వీఆర్వో ద్వారా వాటిని పరిష్కరి స్తామని అన్నారు. గ్రామాల్లోని భూ సమస్య లను పరిష్కారానికి చొరవ తీసుకుంటా మన్నారు.రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. సమస్యల పరిష్కారం లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామాంజనేయులు. నోడల్ ఆఫీసర్ మనీ. ఆర్ ఐ సమ్మత్ ఖాన్. విఆర్ఓ గంగమ్మ రైతులు వెంకటసుబ్బారెడ్డి వెంకటరామిరెడ్డి. చెన్నారెడ్డి బాబు.ప్రజలు పాల్గొన్నారు.

రైతు భూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం ఆకాంక్ష

విశాలాంధ్ర- సిద్ధవటం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో రైతు భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతుల భూములు అన్యాక్రాంతం చేసిన వారి ఆగడాలు అరికట్టిందుకే సభలు ఏర్పాటు చేశారని మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష మంగళవారం సిద్ధవటం గ్రామం రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఆయన అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు విముక్తి చెందే విధంగా ఎలాంటి భూ సమస్యలపై సభలు జరగలేదని ప్రతిపక్షంలో రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన రెవెన్యూ గ్రామసభలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నారని రైతుల భూములు అన్యాక్రాంతం చేస్తే మా రాష్ట్ర ముఖ్యమంత్రి చట్టం తీసుకుని వచ్చి కఠిన శిక్ష పడే విధంగా అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మండల ఇంచార్జ్ తాసిల్దార్ మాధవి లత మాట్లాడుతూ గ్రామ సభలో భూ సమస్యలపై రైతులు26 అర్జీలు లికిత పూర్వకంగా అందించారు అని సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి బి ఓబులయ్య వీఆర్వో కేశవులు, రజిని, సచివాలయ సర్వేయర్ పురుషోత్తం, రైతులు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల బాదుడుపై 27న నిరసన

పోస్టర్లను ఆవిష్కరించిన వైసీపీ

విశాలాంధ్ర- మదనపల్లె : విద్యుత్ ఛార్జీల బాదుడుపై ఈ నెల 27న నిరసన న కార్యక్రమాలు చేపడుతున్నట్లు మదనపల్లె నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త నిసార్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం నిరసన కార్యక్రమ వాల్ పోస్టర్లను వైసీపీ నాయకులతో కలిసి ఆవిష్కరిం చారు. ఈ సందర్భం డగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల పక్షాన వైఎస్సార్సీ పీ చేస్తున్న నిరసన పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వా మ్యులై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఈశ్వర్ నాయక్, రమేష్, చరణ్, మునిశేఖర్, వేణు, మల్లికార్జున రెడ్డి, కొత్తపల్లి మహేష్ బాబు, జబ్బర్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమతత్వంతో వెలుగులు నింపిన జీసస్

విశాలాంధ్ర-మదనపల్లె: విశ్వ మానవాళికి తన ప్రేమతత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు అని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ ప్రేమ, దయ, శాంతి, స్వేచ్ఛ మార్గా లను చూపుతూ తన బోధనల ద్వారా మానవాళికి తెలియజేసిన కరుణామయుడు ఏసుక్రీస్తు అన్నారు. క్రీస్తు చూపిన మార్గంలో నడవడం ద్వారా మానవాళి సుఖ, సంతోషాలతో జీవించడం జరుగుతుందన్నారు. ప్రపంచం లోని క్రైస్తవులు అందరూ జీసస్ ను స్మరిస్తూ సంతోషంగా క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని కోరారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

కిషోర బాలికలను సంరక్షిద్దాం

విశాలాంధ్ర -రామసముద్రం : కిషోర బాలికలను సంరక్షించేది ప్రతి ఒక్కరి బాధ్యత అని సిడిపిఒ సుజాత ఈ ఓ పి ఆర్ డి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవన్ లో అంగన్వాడి సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 14 సంవత్సరాల వయస్సు నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు గ్రామీణ ప్రాంతాలలో కిశోర బాలికలు చదువుకు దూరం అవుతూ తల్లి దండ్రులు వివాహాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మదన పల్లి నియోజక వర్గంలో అధికంగా ఉందని చెప్పారు కిశోర బాలిక వివాహ వ్యవస్థ నిర్మూలించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తించాల ని సూచించారు. కార్యక్రమంలో ఏపిఎం సాంబశివ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి న్యాయం చేస్తాం: సీఐ

విశాలాంధ్ర-గాలివీడు: బోరెడ్డిగారిపల్లి హత్య కేసులో మృతు వెంకటరమణ కుటుంబానికి న్యాయం చేస్తామని సి.ఐ కొండారెడ్డి, ఎస్సై రామకృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మృతుడి కుటుంబ సభ్యులు ఎస్సైను కలిసి నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకేసులో అనుమానం ఉన్న ప్రతీ ఒక్కరినీ విచారించి నిందితులకు శిక్ష పడేలా చూడా లని విజ్ఞప్తి చేశారు.అందుకు స్పందించిన సి.ఐ కొండారెడ్డి ప్రధాన నిందితుడు రమణా రెడ్డితో పాటు మరో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామన్నారు. ఈకేసులో నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని దోషులను చట్టం ముందు ఉంచుతామని హామీ ఇచ్చారు.

వైవీయూలో ప్రతిభావంతులకు

కేతు విశ్వనాథరెడ్డి పేరిట స్మారక బంగారు పతకం

విశాలాంధ్ర- కడప వైవీయూ: సుప్రసిద్ధ కథా రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి పేరిట యోగి వేమన విశ్వ విద్యాలయంలో ప్రతిభావం తులకు బంగారు పతకాలు ఇవ్వనున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి గారి స్మారక బంగారు పతకం" పేరిట పోస్ట్ గ్రాడ్యుయేషన్ తెలుగు శాఖలో ప్రతిభ చూపిన విద్యార్థికి బంగారు పతకం, నగదు బహుమతి ఇవ్వాలని ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి సతీమణి కేతు పద్మావతి, కుమారుడు కేతు శశికాంత్ , కుమార్తెలు కె. మాధవి, కె. శిరీష కోరారు. కడప నగరం సింగపూర్ టౌన్షిప్ లోని కేతు విశ్వనాథరెడ్డి నివాసంలో యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి ని, తెలుగు శాఖ అధిపతి ఆచార్య ఎం.ఎం.వినోదిని ని ఆహ్వానించి కాసేపు చర్చించారు. అనంతరం రూ. 2.50 లక్షల చెక్కును ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి సతీమణి కేతు పద్మావతి, కుమారుడు కేతు శశికాంత్ లు వైవీయూ వీసీ కి అందజేశారు. ఈ సందర్భంగా ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేతు విశ్వనాథరెడ్డి కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. తెలుగు భాషను సజీవంగా నిలపాలన్న తపన గల విశ్వనాథరెడ్డి చిరస్మరణీయుల న్నారు. ఈ నిర్ణయం వల్ల వైవీయూలో తెలుగు శాఖ విద్యార్థులు పోటీతత్వంతో చదువులు సాగించి ప్రతిభావంతులుగా తయారవుతారని ఆకాంక్షించారు. ప్రతి కాన్వకేషన్ లో ప్రతిభావంతులకు బంగారు పతకం తో పాటు, ప్రోత్సాహకంగా రూ. 10 వేల నగదు బహుమతిని అందజేస్తామన్నారు. ఆచార్య కేతు గత ఏడాది మే మాసంలో తనువు చాలించిన నేపథ్యంలో ఈ పతకం ఏర్పాటు చేశారు.ఆచార్య విశ్వనాథ రెడ్డి కుటుంబ సభ్యులకు తెలుగు శాఖ అధిపతి ఆచార్య ఎం ఎం వినోదిని కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీచైతన్య స్కూల్లో వేడుకగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: క్రీస్తు జననం దివ్య సందేశం.. మానవాళికి శుభ సమయం అని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డులో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో ఏజీఎం రమణయ్య ఆదేశాల మేరకు ముందస్తు క్రిస్మస్ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కరుణామయుడు లోక రక్షకుడుగా దివి నుంచి భువికి వచ్చిన శుభ సందర్భమే క్రిస్మస్ పండుగ అని అభివర్ణించారు.ఏసు క్రీస్తు ఆగమనమే ఒక దివ్య సందేశమని, విశ్వమానవ హితానికి శుభ సమయమని అన్నారు. రాష్ట్రంలో, దేశ విదేశాల్లోని క్రైస్తవ సోదర, సోదరీ మణులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఏసు క్రీస్తు ప్రపంచ శాంతి సందేశాన్ని అందించిన మహోన్నతుడని, ప్రజలంతా సన్మార్గం లో నడచి సంతృప్తిగా జీవించా లని చెప్పారని గుర్తు చేశారు. లోక రక్షకు డుకైన ఏసుక్రీస్తు విశ్వమానవాళి శ్రేయ స్సును కాంక్షించారని అన్నారు. సర్వమానవ సమాన త్వం, శాంతి, సహనం, ప్రేమ కలిగి ఉండాలని, నిస్సహాయులపై కరుణ చూపాలని క్రీస్తు శతాబ్దాల క్రితమే ప్రబోధించారని గుర్తుచేశారు. ఈ భూమీద పుట్టిన మనుషులందరిలో దైవత్వం వుంటుందని, తోటివారి పట్ల ప్రేమాస్ప దంగా ప్రవర్తించిన ప్రతి ఒక్కరూ దైవసమానులే అని క్రీస్తు ప్రపంచానికి చాటారని విద్యార్థులకు తెలియజేశారు. క్రిస్మస్ పం డుగ యొక్క విశిష్టతను తెలియజేసేందుకు చిన్నారు లు వివిధ రకాల వేషధరణలో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

బీరం పాఠశాలలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు: కరుణామయుడు, జీస స్ ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో నేడు క్రిస్మస్ ముందస్తు వేడుకలు ఎంత గొప్పగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీరం విద్యాసంస్థల అధినేత, కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రేమ,కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు జన్మదినం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. మరియు క్రిస్మస్ కేక్ ని కట్ చేసి పిల్లలందరికీ పంచారు. చిన్నారుల వేషాలను చూసి మెచ్చుకున్నారు. ప్రేమ భావాన్ని సేవా తత్పరతను బోధించిన క్రీస్తు జన్మదినం నేడు మాన వాళికి సంతోషకరమైన రోజని చెప్పారు. చిన్నారుల శాంతా క్లాస్ డ్రెస్సులు, ఏంజెల్ డ్రెస్ లతో,క్రిస్మస్ గీతాలు, నృత్యాలతో వేదిక చూడముచ్చటగా కనిపించింది. కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, బీరం పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేంచందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రీజెన్సీ నలందా స్కూల్లో వేడుకగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: ప్రేమ, శాంతి, స్వరూపమే క్రిస్మస్ పండుగ యొక్క విశిష్టతని రీజెన్సీ నలందా స్కూల్ సి ఏ ఓ విజయ్ చందు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని నూనె వారి పల్లెలో ఆర్ఎస్ రోడ్డులో ఉన్నటువంటి రీజెన్సీ నలందా స్కూల్లో ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు, హెడ్మాస్టర్ సుబ్బయ్య ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఏఓ విజయ్ చందు మాట్లాడు తూ ఏసు క్రీస్తు ఆగమనమే ఒక దివ్య సందేశమని, విశ్వమానవ హితానికి శుభ సమయమని అన్నారు. ఏసు క్రీస్తు ప్రపంచ శాంతి సందేశాన్ని అందించిన మహోన్న తుడని, ప్రజలంతా సన్మార్గంలో నడచి సంతృప్తిగా జీవించాలని చెప్పారని గుర్తు చేశారు. లోక రక్షకుడుకైన ఏసుక్రీస్తు విశ్వమానవాళి శ్రేయస్సును కాంక్షించారని అన్నారు. సర్వమానవ సమానత్వం, శాంతి, సహనం, ప్రేమ కలిగి ఉండాలని, నిస్సహా యులపై కరుణ చూపాలని క్రీస్తు శతాబ్దాల క్రితమే ప్రబోధించారని గుర్తుచేశారు. ఈ భూమీద పుట్టిన మనుషులందరిలో దైవత్వం వుంటుందని, తోటివారి పట్ల ప్రేమాస్పదంగా ప్రవర్తించిన ప్రతిఒక్కరూ దైవసమానులే అని క్రీస్తు ప్రపంచానికి చాటారని విద్యార్థులకు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేసేందుకు చిన్నారులు చేత కేక్ కట్ చేయించి ముందస్తు వేడుకలు జరుపుకున్నారు. వివిధ. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చౌక దుకాణం డీలర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పలు గ్రామాల్లో శాశ్వత చౌక దుకాణాలకు ప్రభుత్వం డీలర్ల నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తాసీల్దార్ భాగ్యలత తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.గాలివీడు పరిధిలో యూనియన్ బ్యాంకు ఎదురుగా-ఎస్సీ మహిళ, పెద్దూరు -ఓసీ మహిళ,దానం రెడ్డిగారి పల్లె-ఎస్సీ,రెడ్డి వారి పల్లె-ఈడబ్ల్యుఎస్, కొర్లకుంట గ్రామం చావిడిపల్లె-ఎస్టీ,నూలివీడు గ్రామం బోడిసానివారి పల్లె-ఓసీ,వెలిగల్లు కస్బా-ఎస్సీ,సీసీ పల్లె గ్రామం ఎర్రదొడ్డి పల్లె-బీసీ-ఏ మహిళ,పందికుంట గ్రామం సుగాలి తండా -ఎస్సీ,కొర్లకుంట గ్రామం చావిడి పల్లె -ఓసీ,గుండ్లచెరువు కస్బా-ఓసీ,నూలివీడు గ్రామం ఆవులరెడ్డి గారి పల్లె-ఓసీ మహిళ అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఇంటర్మీడియట్ పాసైన వారు 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గలవారు డిసెంబర్ 23 నుండి డిసెంబర్ 30 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అమిత్‌షా తక్షణం రాజీనామా చేయాలి

విశాలాంధ్ర- రాయచోటి: ఈ మధ్య కాలంలో పార్లమెంటు లో హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానకరంగా చేసిన వ్యాఖ్యలను ఖండి స్తూ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షురాలు మాయావతి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా ఈరోజు అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయ చోటి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బహుజన్ సమాజ్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షు డు అబ్బవరం యుగంధర్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యుగంధర్, జిల్లా నేతలు ఆంజనేయులు, బాలాజీ, శ్రీనాథ్, గంగాధర్ మహేష్ మరియు, తంబళ్లపల్లె ఇన్చార్జ్ మల్లికార్జున్, పట్టణ అధ్యక్షుడు గూటం మహేష్, న్యాయవాది మంద నాగేశ్వరావు, బహుజన వాదులు రవిశంకర్, నాగేశ్వర్, రెడ్డయ్య, రమణ, నాగి బీఎస్పీ నాయకులు భారీగా పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- వేంపల్లె : కూటమి ప్రభుత్వంలో బ్యాంకుల నుండి ఇస్తున్న సబ్సిడీ రుణాలను నాయీ బ్రాహ్మణులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో నాయీ బ్రాహ్మణులతో రాష్ట్ర డైరెక్టర్ వేణుగోపాల్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులను ఆర్థికంగా ఆదుకొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సబ్సిడీ రుణాలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కడప పార్లమెంటు పరిధిలో 5వేలు మంది నాయీ బ్రాహ్మణులకు రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జనవరి నెల నుండి కూటమి ప్రభుత్వం రుణాలు ఇస్తుందని చెప్పారు. రుణాలు మంజూరు కు తాను కృషి చేస్తాను అన్నారు. చంద్రబాబు నాయీ బ్రాహ్మణుల కోసం అహర్నిశలు పని చేస్తున్నట్లు చెప్పారు. రాయితీ రుణాలకు క్రాఫ్ ఇన్సూరెన్స్ కు ఏలాంటి సంబంధం లేదన్నారు. నాయీ బ్రాహ్మణ షాపులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ఇస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి నాయీ బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రూపు గా వెళ్లి షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని అధికారులను కోరాలని కోరారు. సొంతగా షాపులు ఏ ఒక్కరూ పెట్టుకోలేదని అందరూ బాడుగలకు గదులను తీసుకొని షాపులను పెట్టుకొన్నట్లు డైరెక్టర్ దృష్టికి నాయీ బ్రాహ్మణులు తెచ్చారు. ఉచిత విద్యుత్ పై విద్యుత్ ఎస్ఇ తో చర్చించడం జరుగుతుందని డైరెక్టర్ హామీ ఇచ్చారు. బ్యాంకులో తీసుకొనే సబ్సిడీ రుణానికి ఎలాంటి షూరిటీ లేదన్నారు. ఇళ్లు లేని నాయీ బ్రాహ్మణులకు సొంత ఇల్లు, స్థలం కూడ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ అనుకూలంగా ఉన్న వ్యక్తికి పదవి రావడం అదృష్టం అన్నారు. నాయీ బ్రాహ్మణులకు అందరికి ఒక్కే చోట ఇంటి స్థలం ఏర్పాటు చేసేందుకు టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి తో మాట్లాడి కాలనీని ఏర్పాటు చేస్తామని రామమునిరెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర డైరెక్టర్ వేణుగోపాల్ ను నాయీ బ్రాహ్మణులు అందరూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత మహమ్మద్ ఇనాయతుల్లా, రత్నం, బిసి నాయీ బ్రాహ్మణ సాధికారత సభ్యుడు గండికోట శివ, బాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కొత్త నేర చట్టాలతో పోలీసు రాజ్యం

విశాలాంధ్ర-గాలివీడు: కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన నూతన నేర చట్టాల తో కోర్టుల కంటే పోలీసులకే ఎక్కువ అధికారాలను కట్టబెట్టా రని దీంతో దేశం పోలీసు రాజ్యం గా మారడమే కాక అరాచరిక పాలనకు దారితీస్తుందని భారత న్యాయవాదుల సంఘంఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు సి. సుబ్రమణ్యం వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ ఆందోళన వ్యక్తం చేశారు.మంగళవారం భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి జిల్లా కార్యవర్గ సమావేశం గాలివీడు మండలం వెలిగల్లు ప్రాజెక్టు వద్ద ఉమ్మడి జిల్లాల న్యాయవాదుల సమావేశం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నాటి నేర చట్టాలు ప్రజల హక్కులు హరించే విధంగా ఉన్నాయని వాటి స్థానంలో కొత్త నేర చట్టాలను తీసుకొచ్చి ప్రజల హక్కులను మరింత మెరుగుపరుస్తామని , సత్వర న్యాయం జరిగేట్లు చూస్తామని

చెబుతున్నప్పటికీ బ్రిటిష్ కాలం నాటి చట్టాలే కొత్త చట్టాల కంటే మెరుగ్గా ఉన్నాయని వారు అన్నారు. న్యాయవ్యవస్థ కంటే కూడా పోలీసులకు ఎక్కువ అధికారాలను కట్ట బెట్టడం అరాచరిక పాలన వచ్చే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ రెడ్డి , ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు ఐ ఏ ఎల్ నాయకులు రెడ్డయ్య, రాజకుమార్ రాజు ఆనంద్ కుమార్,కృష్ణయ్య, చిన్నయ్య నాగముని ఖాదర్బాషా, సిద్ధయ్య హ్యూమయున్ బాషా, మహమ్మద్ బేగ్ నిరంజన్ హిదాయతుల్లా బివి రమణ ఆదిరెడ్డి నాయక్ రవిశంకర్ ఎస్ఎండి రమణ వరలక్ష్మి కేఈ రమణ ఆర్ డి ఆనంద్ ఉత్తేజ్ కుమార్ సయ్యద్ భాష ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంచూరు

విశాలాంధ్ర- అట్లూరు: విశ్వ మానవాళికి తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు అని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రజా నాయకుడు పేర్కొన్నారు. మంగళవారం బద్వేల్ పట్టణంలోని మంచూరు సూర్య నారాయణ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భం గా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రేమ, దయ, శాంతి, స్వేచ్ఛ మార్గాలను చూపుతూ తన బోధనల ద్వారా మానవాళికి తెలియజేసిన కరుణామయు డు ఏసుక్రీస్తు అన్నారు. క్రీస్తు చూపిన మార్గంలో నడవడం ద్వారా మానవాళి సుఖ, సంతోషాలతో జీవించడం జరుగు తుందన్నారు. ప్రపంచంలోని క్రైస్తవులు అందరూ జీసస్ ను స్మరిస్తూ సంతోషంగా క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని కోరారు. బద్వేల్ నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెబుదాం :మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర రైల్వేకోడూరు: రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపిన కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పుదామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే పార్టీ నాయకుల, కార్యకర్తలతో కలిసి పోరుబాట కు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచడంతో సామాన్య బడుగు బలహీన వర్గాలు, రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక ట్రాన్స్ ఫార్మర్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. వైసిపి ప్రభుత్వంలో రైతులు అడిగిన వెంటనే ఆలస్యం చెయ్యకుండా ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేశామన్నారు. కూటమి నాయకులు సూపర్ సిక్స్ అంటూ ప్రజలను నిలువునా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ,బిసి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 27 వ తారీఖున శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా,నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో బోయినపల్లి బూత్ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని బోయినపల్లి గ్రామంలో ఉన్నటువంటి 124,125 పోలింగ్ బూత్‌ల్లో బిజెపి పోలింగ్ బూత్ కమిటీని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో బూత్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా భీమిశెట్టి పురుషోత్తమరావు, పి పవన్ కుమార్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పార్టీకి సంస్థగతంగా బూత్ కమిటీలు పటిష్టంగా ఉంటేనే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు మరియు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలవడానికి ఎంతో దోహదపడతాయన్నారు. దేశంలో వేరే రాజకీయ పార్టీలకు భిన్నంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వము క్రియాశీలక సభ్యత్వము బూత్ కమిటీల ఎన్నిక అనంతరం మండల కమిటీల ఎన్నిక అనంతరం జిల్లా రాష్ట్ర జాతీయ కమిటీ ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్యహితంగా ఎన్నుకోవడం ఒక్క బీజేపీ లోనే ఇది సాధ్యమన్నారు. 2047 వికసిత భారత లక్ష్యంగా అందరూ

పని చేయాలని, దానికోసమే ప్రతి ఒక్కరు కూడా నరేంద్ర మోడీకి మద్దతు తెలిపి దేశ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పునగాని పాపయ్య, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరి ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ, బిజెపి నాయకులు రమణారెడ్డి రమేష్, భీమిశెట్టి వెంకటయ్య, పుల్లయ్య, మౌలా, జింక వెంకటసుబ్బయ్య, బోడిచర్ల వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, బాల తదితరులు పాల్గొన్నారు.

... మాజీ సీఎం జగన్ నివాళి

(మొదటి పేజీ తరువాయి) ఘటించారు. అనంతరం కాసేపు విశ్రాంతి విశ్రాంతి భవనం కి వెళ్లి అటు నుండి నేరుగా నెమల్ల పార్క్ సమీపంలో ఉన్న ప్రార్థన మంది రంలో కుటుంబ సభ్యులతో కలిసి ముంద స్తు క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఫాదర్ నరేష్ ఆధ్వర్యంలో సుమారు గంటపాటు క్రిస్మస్ వేడుకల్లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి తల్లి వైయస్ విజయమ్మ, సతీమణి వైయస్ భారతి రెడ్డి లు కుటుంబ సభ్యులను అందరినీ ఆప్యా యంగా పలకరించి ఒకరికొకరు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం ఇడుపులపాయ ప్రాంగణంలోని అతిథి గృహంలో కడపకు సంబంధించిన వైసిపి కార్పొరేటర్లతో ఏర్పాటుచేసిన సమావేశం లో పాల్గొన్నారు. కార్పొరేటర్ లను తెలుగు దేశం పార్టీ నాయకులు ఇబ్బం దులకు గురి చేస్తున్నారని వైయస్ జగన్ కు కార్పొరేటర్లు వివరించారు. ఎటువంటి ఇబ్బందులు వచ్చిన ఎంపీ అవినాష్ రెడ్డి తీసుకువెళ్లి ధైర్యంగా ఉండాలని అధినేత భరోసా కల్పించారు. అక్కడ నుండి నేరుగా పులివెందుల చేరుకున్నారు రేపు సి ఎస్ ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్,పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి,వేంపల్లి జెడ్పీటీసీ రవి కుమార్ రెడ్డి,కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, మైనార్టీ నాయకులు మునీర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

.. పరిశీలించిన జేసీ అతిథిసింగ్

(మొదటి పేజీ తరువాయి) అదితి సింగ్ పరిశీలించారు. మంగళవారం ముందుగా ఆకు తోటపల్లి గ్రామం చుట్టూ ఉన్న నీటిని పరిశీలించిన అనంతరం చింతువాండ్లపల్లె గ్రామంలోని ఇండ్లను వెనుక జలాలను జి ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ కలెక్టర్ శ్రీనివాసులు, సోమశిల ఎస్సీ బివి రమణారెడ్డి, ఈఈ రమణారెడ్డి, బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ , ఇంజనీ రింగ్ అధికారులతో వెళ్లి పరిశీలిం చారు. చింతు వాండ్ల పల్లె నిర్వాసితులు జేసీతో మా గ్రామానికి 2007 సంవత్సరం నుండి ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించకుండా అధికారులు కాలయాపన చేశారని మా గ్రామానికి వెంటనే నష్టపరి హారం చెల్లించా లని బివి రమణారెడ్డి గారు జెసి తో ఈ గ్రామానికి వెంటనే నష్టపరిహారం చెల్లించా లని చెప్పినారు. అనంతరం జెసి గారు ఇంజనీరింగ్ అధికారులతో గ్రామస్తులతో ఇక్కడ వాస్తవ పరిస్థితులు కడపజిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ గారికి తెలియజేసి ఇక్కడ నష్టపోతున్న నిర్వాసితుల తో ఒక్క సారి సమావేశం నిర్వహించి మీ అభిప్రా యాలను స్వీకరించిన తర్వాత నష్టపరిహార విషయమై ప్రభుత్వం దృష్టికి కలెక్టర్ గారు తీసుకెళ్తారన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుబ్బ లక్ష్మమ్మ, డిఈ శ్రీనివాస్ కుమార్, ఏఈ శివప్రసాద్, యశ్వంత్ రెడ్డి, వీఆర్వో నాని, ఆర్ఐ వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు.

'కుల దహనం' విజయవంతం చేయండి

విశాలాంధ్ర -మదనపల్లి : భారతీయ అంబేద్కర్ సేన (బాస్) 13వ వార్షికోత్సవాల్లో భాగంగా ఈనెల 29వ తేది ఆదివారం మదనపల్లెలో నిర్వహిస్తున్న "కుల దహనం" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భారతీయ అంబేద్కర్ సేన నేతలు ఆసంస్థ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బాస్ కార్యాలయం నందు బాస్ రాష్ట్ర నేతల సమావేశం జరిగింది. బాస్ రాష్ట్ర కన్వీనర్ ఉలగనాథన్ గణపతి అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి బాస్ వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సమస్యను వ్యూహాత్మకంగా జఠిలం చేసి, అంబేద్కర్ కుల నిర్మూలనా ఉద్యమాన్ని బిజెపి తిరోగమనం వైపుకు మల్లించిందని, ఈకుట్ర అర్థం చేసుకోలేక మాల - మాదిగలు ఒకరిపై మరొకరు కత్తులు నూరుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణ సమస్యను అడ్డంపెట్టుకొని బిజెపి వ్యూహాత్మకంగా తిరోగమనం వైపుకు మల్లించిన కుల నిర్మూలనా ఉద్యమాన్ని తిరిగి పురోగమనం బాటలోకి మల్లించడానికే భారతీయ అంబేద్కర్ సేన కుల నిర్మూలనా ఉద్యమాన్ని భుజాలకు ఎత్తుకున్నదని చెప్పారు. ఇందులో భాగంగానే కుల దహనం పేరుతో కుల నిర్మూలనా చైతన్య సభను నిర్వహిస్తున్నామని, బాస్ శ్రేణులతోపాటు, కుల నిర్మూలనను కోరుకొనే వారందరూ ఈసభకు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని శివప్రసాద్ కోరారు. ఈకార్యక్రమంలో బాస్ స్టేట్ కన్వీనర్ ఉలగనాధన్ గణపతి, రాష్ట్ర కార్యదర్శులు కె.వి. రమణ, పల్లం తాతయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు వి. దొరస్వామి, నీరుగట్టి రమణ లతోపాటు చిత్తూరు జిల్లా కో కన్వీనర్ వినోద్ కుమార్, అన్నమయ్య జిల్లా నాయకులు చాట్ల బయన్న, పి. రవిశంకర్, బురుజు రెడ్డిప్రసాద్, జనార్దన్, ఇర్ఫాన్, బాస్ ఉద్యమ గాయకుడు సొన్నికంటి రెడ్డెప్ప పాల్గొన్నారు.

ప్రజలు ఆనందంగా జీవించాలి

విశాలాంధ్ర-మదనపల్లె : కరుణామయుడు ఏసుక్రీస్తు ఆశీస్సుల తో ప్రజలు ఆనందంగా జీవించాలని టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) ఆకాంక్షించారు.ముందుగా ఆయన నియోజకవర్గ ప్రజలు,క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం నాగూర్ వలి మాట్లాడుతూ ప్రేమ, కరుణ,దయ అనే గుణాలను మానవాళి పెంపొందించుకోవాలని తన బోధ నల ద్వారా తెలియపరిచారన్నారు.పవిత్రమైన బైబిల్ గ్రంథంలో ఏసుక్రీస్తు ముక్తి మార్గాన్ని ప్రసాదించారన్నారు.ఏసుప్రభువు తెలిపిన విధంగా ప్రజలు హింస మార్గాన్ని విడనాడి ప్రపంచ శాంతికి కృషి చేయాలన్నారు.ఇక క్రిస్టియన్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. అదేవిధంగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా క్రైస్తవుల కోసం ఇంటి స్థలాలు,స్మశాన వాటిక స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు.క్రైస్తవ సోదర,సోదరీమణులు క్రిస్మస్ పర్వదిన వేడుకలను సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలన్నారు.

.. చర్యలు తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి) డిమాండ్ చేస్తున్నాము.రమణకు మూడు నెలల పాప వుంది,మూడు సం ల పాప ఉంది.వీరికి ఎటువంటి ప్రభుత్వ పథకాలు కానీ, ఉండడానికి ఇల్లు కూడా లేవని తెలిపారు. మృతునికి 25 లక్షలు రూపాయలు,తీవ్రంగా గాయపడిన కుటుంబానికి 15 లక్షలు ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని కోరుచున్నా ము. అలాగే పిల్లలకు విద్య,వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేస్తున్నాము. అక్రమంగా ఆయుధాలు కలిగి ఉన్న వారిని గుర్తించి ఆయుధాలు రికవరీ చేసుకొని వారి పై కేస్ లు నమోదు చేసి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీసు ఉన్నతాధికారులను కోరుచున్నాము. ఈ సమావేశంలో రాయచోటి రవిశంకర్, జిల్లా కార్యదర్శి సి .వెంకటేశ్వర్లు రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగార్జున , శ్రీనివాసులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల పునరుద్ధరణకు కృషి

- జగన్ పాలనపై నిప్పులు జరిగిన టిడిపి నేత వెంకట్రామిరెడ్డి

విశాలాంధ్ర - పులివెందుల: గత టిడిపి ప్రభుత్వ హయాంలో మంజూరైన టిడ్కో ఇళ్ల పునరుద్ధరణకు కృషి చేస్తామని పులివెందుల పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నేత మద్దూరు వెంకట రామిరెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ అసమర్థత వల్ల టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇదంతా మాజీ సీఎం జగన్ అసమర్ధ, చేతగాని తనం వల్లనే జరిగిందంటూ ఆనాటి వైసిపి పాలనపై నిప్పులు చెరిగారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా "టిడ్కో ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇవన్నీ మున్సిపల్ పరిధిలోనే టిడ్కో ఇళ్లను నిర్మించాల్సి ఉందన్నారు. ఈ క్రమములో పట్టణ పరిధిలో 2018-19నాటికీ సుమారు 1845 మందికి ఇళ్లు మంజూరయ్యాయి అన్నారు. వీటి కోసం లబ్ధిదారులందరూ లక్షలాది రూపాయలు ప్రభుత్వానికి చెల్లించారన్నారు. అయితే అనివార్య కారణము వల్ల కొన్నిచోట్ల రద్దు చేసిన వాటిలో పులివెందుల కూడా ఉందన్నారు. 2019లో జగన్ ముఖ్యమంత్రి అయ్యాక లబ్ధిదారులకు న్యాయం చేయాల్సి ఉండగా గత ప్రభుత్వం హయాంలో పులివెందుల పట్టణ పరిధిలో పట్టణానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో గుండ్లమడుగు గ్రామానికి దరిదాపుల్లో జగనన్న కాలనీ నిర్మాణం చేపట్టారన్నారు. సుమారు 8000 మందికి పైగా గృహాలు నిర్మించాల్సి ఉందన్నారు. అయితే వీటి పరిధిలోనే టిడ్కో గృహాలు కూడా ఐదు కిలోమీటర్ల దూరంలోని స్థలం సేకరించి సిప్లాన్ కంపెనీ నాగార్జున కన్స్ట్రక్షన్స్ కంపెనీ లకు గృహాలను నిర్మించే బాధ్యత అప్పజెప్పి ఉన్నారు. అన్ని సానుకూలంగా ఉండాలి అనుకునే లోపల పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి టిడ్కో గృహాల లబ్ధిదారులకు ఒక లాగా పట్టి ఉన్నాడు. పులివెందుల ఎమ్మెల్యే అయి ఉండి కూడా ఇక్కడ ప్రజలు ఓట్లు వేసినారు అని విశ్వాసం లేకుండా టిడ్కో గృహాలను నిర్వీర్యం చేశాడు. ప్రజలను నిట్ట నిలువునా ముంచి ఆయన ఋషికొండ ప్యాలెస్ మాత్రం కట్టించుకున్నాడు. ఇకనైనా జగన్మోహన్ రెడ్డి టిడ్కో గృహాల పైన ఒక స్పష్టత ఇచ్చి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. తాము కూడ ఆ నాడు అనేక మార్లు టిడ్కో గృహాలను సత్వరిన నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామన్నారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రస్తుతం ఎన్ డియే ప్రభుత్వ హయాంలో టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి సహాయంతో టిడ్కో ఇళ్ల పునరుద్ధరణకు కృషి చేస్తామని వెంకటరామిరెడ్డి పునరుద్ఘాటించారు. ఆనాడు కట్టిన టిడ్కో గృహాలకు సంబంధించిన లబ్ధిదారుల డబ్బును ప్రభుత్వం దగ్గర ఉందని, ఈ సమస్యను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పులివెందులలో టిడ్కో గృహాలను నిర్మించి తీరుతామని మద్దూరు వెంకటరామిరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గడ్డం అమర్నాథ్ యాదవ్, ఫర్టిలైజర్స్ గంగాధర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

వైభవంగా సాముహిక కుంకుమార్చన, శాంతిహోమం

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : పుణ్యక్షేత్రమైన శ్రీ ఈశ్వరీదేవి ఆలయం అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ ఈశ్వరి మహాదేవి235వ, ఆరాధన గురుపూజ మహోత్సవము ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగానే ఉదయం తెల్లవారుజాము నుండి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు సుప్రభాత సేవలు, పంచామృతా అభిషేక ము సహస్రనామ కుంకుమా ర్చన, సాముహిక కుంకుమార్చన శాంతి హెూమం, మధ్యాహ్నం దీక్ష దీక్షలంకరణ ఉత్సవము సాముహిక కుంకుమార్చన శాంతి హెూమం మఠాధి పతులు శ్రీశ్రీ వీర శివకుమార్ స్వామి దంపతులు ప్రత్యేకంగా పాల్గొన్నారు ఈశ్వరి మాత మహిళా సేవా సమితి చైర్ పర్సన్ కమ్మ రి పార్వతమ్మ సమితి సభ్యురాలు ఆంధ్ర ప్రదేశ్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు, పావులూరు హనుమంత రావు, ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారి సామూహిక కుంకుమచ్చిన శాంతి హెూమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు మధ్యాహ్నం దీక్ష అలంకరణ ఉత్సవం రాత్రికి సహస్రనామ దీపాల స్థాండుల సమర్పకులు, కలశ పూజ దేవత ఆవాహనము, తులాభారము,సింహవాహన గ్రామోత్సవము, కార్యక్ర మాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులకు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాలను దాతలు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి భజన మండలి, మారం రెడ్డి రామ నారాయణ రెడ్డి ఆయన ధర్మపత్ని రమణమ్మ వారి ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమాలను నిర్ణయించారు .అమ్మవారి గుడి పుష్పాలంకరణ దాతలు శ్రీకాంత్ శిల్ప బెంగళూరు వాసులు అదేవిధంగా అమ్మవారి తపస్సు చేసిన గృహం వద్ద నుండి అమ్మకు చీర సరే ఊరేగింపుతో దేవస్థానం వరకు భారీ ర్యాలీతో కోలాటాలు మేల తాళాలతో మంగళ వాయిద్యాలతో, అమ్మవారి గృహ వద్ద ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేశార అమ్మవారి ఆరాధన ఉత్సవాలకు మైదుకూరు డిఎస్పి, రాజేంద్రప్రసాద్ సీఐ, శివ శంకర్ పరిరక్షణలో, దువ్వూరు ఎస్సై మఠం ఎస్ఐ వారి సిబ్బందితో, ఉత్సవాలకు సిబ్బందితో ఏర్పాటు చేశారు ఎలాంటి అవాంచినే సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు, అందులో భాగంగానే బ్రహ్మంగారి మఠం తెలుగుదేశం పార్టీ, మండల అధ్యక్షుడు చెన్ను పల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం సీనియర్ నాయకులు, పల్లెటూరి, సాంబశివారెడ్డి పూజ శివ యాదవ్ సుధాకర్ యాదవ్ నాగయ్య యాదవ్ మహిళలుపాల్గొన్నారు.

ఔషదగుణాల సిరి.. ఉసిరి...

విశాలాంధ్ర-తొండూరు: ఉసిరిని ఔషధ గుణాల సిరి..ఆరోగ్య సిరి అని పిలుస్తారు. ప్రకృతిపరంగా సహజ సిద్ధంగా లభించే వాటిలో ఉసిరి ఒకటి.. ఇవి కూడా సీజన్ పరంగానే లభిస్తాయి. ఉసిరికాయలు బిపి షుగర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులకు దివ్య ఔషధంలా పనిచేస్తాయి. ఈ ఉసిరిని సాగు కూడా చేపడతారు. సన్న నిమ్మ, చీని, మామిడి, సపోటా, సీతాఫలం తరహా లోనే ఉసిరి కూడా రైతుకు కొన్ని ఏళ్ల పాటు ఆదాయాన్ని అందిస్తాయి. ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్న ఉసిరి ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు. ముసలితనాన్ని నిరోధించి వనంతో శక్తివంతులుగా చేయడంలో దివ్య ఔషధంగా పనిచేస్తుంది. ప్రతి ఒక్కరూ ఒక రకమైన ఎలర్జీ తో సతమతమవుతూ ఉంటారు. కాలుష్య ప్రభావంతో 30% ఏదో రకమైన ఎలర్జీతో బాధపడుతుంటారు. ఈ ఎలర్జీ అస్మా రూపంలో ఎగ్జిమా రూపంలో ఉంటుంది. ఎలర్జీ నుంచి రక్షణ కల్పించడంలో ఉసిరికాయ ఎంతో దోహదపడుతుంది. ఉసిరి ఫంగస్ నిరోధకంగా రక్తనాళాలలో కలిగే ఫ్లేక్ నిరోధకంగా క్యాన్సర్ నిరోధకంగా జీవకణాల్లో డిఎన్ఏ కు పెంచడం ద్వారా రోగ నిరోధకంగా పనిచేస్తుంది. మనకు లభించే ఆహార పదార్థాలు అన్నింటిలో అత్యద్భుతమైన యాంటీ యాక్సిడెంట్ గుణాలు పదార్థం కలిగి ఉంటుంది. శరీరంలో నిరంతరం జరిగే జీవ ప్రక్రియతో పాటు కాలుష్యం వల్ల శరీరంలో కణాల మధ్య జరిగే నష్టాన్ని వారించడంలో చక్కటి పాత్ర పోషిస్తుంది. అనారోగ్యాన్ని కలిగించే కణ విభజనను ఉసిరి నివారిస్తుంది. ఉసిరికాయ నిజానికి అద్భుతమైన ఫలంగానే భావించాలి. పరిగణించే సూపర్ ఫుడ్ గా పరిగణించే పసుపు కంటే ఉసిరిలో యాంటీ ఆక్సిడెంట్లు రెండు రెట్లు అధికంగా ఉంటాయి. ఉసిరిలో దానిమ్మకాయ కంటే 60 రెట్లు అధికంగా ఉంటాయి. ఉసిరిలో శరీరానికి అత్యంత అవసరమైన విటమిన్ సి1800 మిల్లీగ్రాములు. 17 మిల్లీగ్రాముల పాస్ఫరస్, 26 మిల్లీగ్రాముల రోప్ తో ఫాల్, కలిగి ఉంటాయి. కమజాలాన్ని కలిపి ఉంచే పునరుత్పత్తి చేయడం ద్వారా కీళ్ల నొప్పుల నుంచి, చర్మవ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. ఇలా ఉసిరికాయలు బహుళ ప్రయోజనాలు లెగిస్తాయి. వీటిని పచ్చళ్ళుగా(ఊరుగాయ) తయారు చేసుకుని ఎంచక్కా ఆరగించే అవకాశం ఉంది. కాకుండా వీటిని నిల్వ చేసుకునే అవకాశం కూడా లేకపోలేదు. ఈ ఉసిరి చెట్టును చాలామంది ఇంటి పెరటి భాగంలో పెంపకం చేపడుతారు.



ముదుపుల వేముల రెవెన్యూ సదస్సులో అర్జీల స్వీకరణ

45 రోజుల్లో ప్రజల రైతుల సమస్యలు పరిష్కారం తహశీల్దారు భీమేశ్వరరావు

విశాలాంధ్ర – పీలేరు :మండలంలోని ముదుపుల గ్రామంలో ప్రజల, రైతుల సమస్యలపై రెవెన్యూ సదస్సు జరిగింది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ముదుపుల గ్రామంలో ఇంచార్జ్ పల్లవోలు హేమచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ %నచీూ% రమా, నోడల్ అఫీసర్ పీలేరు మండలం తహశీల్దార్ భీమేశ్వరరావు రెవెన్యూ, సచివాలయ, పోలీస్ ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, రైతులు దారి, ఇంటి పట్టా, పట్టాదారు పాసుపుస్తకాలు, మ్యుటేషన్ పలు సమస్యలపై క్షేత్రస్థాయిలో అర్జీలు లిఖిత పూర్వకంగా ఇవ్వడంతో స్వీకరించిన తహశీల్దారు భీమేశ్వరరావు భూ సమస్యలు గ్రామ సమస్యలు 45 రోజుల్లో సమస్య పరిష్కార మార్గం చూపుతామని ఆయన రైతులకు తెలియజేశారు.కోర్టు భూ వివాదాలు, భాగ పరిష్కారాలు మా పరిధిలో లేవన్నారు. కార్యాలయాలకు వెళ్లకుండా తమ తమ గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యకు పరిష్కారం చూపించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని వారు తెలియజేశారు.డిసెంబర్ 6 నుండి జనవరి 8 వరకు ఈ రెవెన్యూ సదస్సులు మండల వ్యాప్తంగా జరుగుతాయని దీన్ని ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజలు రైతులు పాల్గొని రెవెన్యూ అధికారులకు వారి వారి సమస్యలపై అర్జీలు అందించారు.

డ్రైనేజీ కాలువ నీరు పొర్లకుండా చర్యలు .. విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర– కలికిరి :స్థానిక మండల కేంద్రంలో మంగళవారం క్రాస్ రోడ్ నాలుగు రోడ్లు కూడలి వద్ద నుండి మదనపల్లికి వెళ్లే రోడ్డు ప్రక్కన ఉన్న తిరుమల హోటల్ నుండి ఎస్బిఐ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరకు రోడ్డుపై డ్రైనేజీ కాలువ నీరు రావడంతో అక్కడ ఉన్నటువంటి ప్రజలు కానీ,తిరుగుతున్నటువంటి ప్రజలు కాని ఆ దుర్వాసనకు చాలా ఇబ్బందులు పడుతున్నారనే విషయమై మంగళవారం గ్రామపంచాయతీ కార్యదర్శి జి.అశోక్ కుమార్, ఉపసర్పంచ్ ఎల్లయ్య ,యోగేష్ రెడ్డిలు, వెంటనే ఆ రోడ్డు పక్కన జెసిబి ద్వారా కాలువ మట్టి తీయించి పివిసి పైపులు ద్వారా డ్రైనేజీ నీటిని స్టేట్ బ్యాంకు దగ్గర ఉన్న పాతకాలంలోకి నీటిని వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు.అంతేకాకుండా ఈ కాలువ పనులను పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు, అదేవిధంగా పోలీస్ లైన్ ముందు ఉన్నటువంటి 150 మంది కుటుంబాలు వారికి నీటి వసతి సక్రమంగా లేదనే విషయమై వారు అక్కడికి వెళ్లి నీటిని వారికి అందే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని, అదే విధంగా అక్కడ నివాసం ఉంటున్న ప్రజలకు డ్రైనేజీ కాలువ కూడా అవసరం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

కొత్తపల్లె పంచాయతీలో అవినీతిపై డీఎస్పీకి రాచమల్లు ఫిర్యాదు



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో అవినీతి జరిగిందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి జిల్లా డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. కొత్తపల్లె పంచాయతీలోని సుందరయ్య కాలనీలో స్మశాన స్థలంలో అవినీతి జరిగిందని అన్నారు. స్మశాన వాటికను చదును చేసి కంప తొలగించేందుకు 40లక్షలు నిధులు దుర్వినియోగం చేశారని స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపల్ వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి వెళ్లి పరిశీలించారని తెలిపారు. గతంలో వైసీపీ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఎన్నో సార్లు సందర్శించి పరిశీలించిన తామేమి అడ్డంకులు సృష్టించలేదని గుర్తు చేశారు. తాను విలేకరుల సమావేశం నిర్వహిస్తే అడ్డుకోవడం తగదని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరైనా ఎక్కడైన విలేకరుల సమావేశాన్ని నిర్వహించే హక్కు ఉందని కానీ పోలీస్ అధికారుల ఆదేశాలను గౌరవించి అక్కడ విరమించుకొని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాము ఎక్కడ అవినీతికి పాల్పడలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్యాదవ్, మున్సిపల్ వైస్చైర్మెన్ ఆయిల్ మిల్ ఖాజా, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, ఎంవి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చిన ఆర్నెళ్లకే విద్యుత్ చార్జీల బాదుడు

- 27న రాయచోటిలో ఏపిఎస్ పి డిసిఎల్ ఎస్ ఈ కార్యాలయం ఎదుట నిరసన
- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి:ఐదేళ్ల పాటు విద్యుత్ చార్జీలు పెంచమని పదే పదే చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్యుత్ చార్జీలు పెంచారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మి ఓట్లేసిన ప్రజలకు కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల రూపంలో షాక్ ఇస్తోందన్నారు. ఆర్నెల్లకే రాష్ట్ర ప్రజలపై రూ.16 వేల కోట్లకు పైగా విద్యుత్ చార్జీల భారాన్ని మోపారన్నారు. డిసెంబర్ నెల నుండి వస్తున్న కరెంట్ బిల్లులు ప్రజల నడ్డి విరిచేలా ఉన్నాయన్నారు. ఈ ప్రభుత్వంలో ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు అమాంతంగా పెరిగడంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారన్నారు. ఇదే సమయంలో విద్యుత్ బిల్లులు సైతం తడిసి మోపెడు అవుతున్నాయన్నారు. పెరిగిన విద్యుత్ బిల్లులను ఎలా చెల్లించాలో తెలియక, సకాలంలో చెల్లించలేక ప్రజలు అవస్థలు పడుతున్నా కూటమి ప్రభుత్వం తమకేమీ పట్టనట్లుగా మిన్నకుండి పోతోందన్నారు. దాదాపు ప్రతి సర్వీసుకు రూ 30 నుంచి రూ 500 వరకు అదనంగా భారం పడుతోందన్నారు. తాము అధికారంలోకి వస్తే ఐదేళ్లు విద్యుత్ చార్జీలు పెంచబోమని ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి మాట తప్పి ప్రజల నడ్డి విరుస్తున్నారని శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో రైతులకు ఉచిత విద్యుత్ నుఅందించారన్నారు. జగన్ హయాంలో రైతులకు 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ను అందించాలని రూ 2 వేల కోట్లకు పైగా నిధులతో డెడికేటెడ్ లైన్లు ఏర్పాటు, ట్రాన్స్ ఫార్మర్లను అందించి నాణ్యమైన విద్యుత్ ను అందించారని ఆయన గుర్తు చేశారు. జగన్ హయాంలో చెప్పినవి,చెప్పని హామీలను సైతం అమలు పరచి,మాటనిలబెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో పెన్షన్లు పెంపు తప్ప ఏ ఒక్క హామీని అమలు చేయక ప్రజలను మోసగిస్తోందన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో అంబేద్కర్ను విమర్శించినా టిడిపి నేతలు ఎందుకు నోరుమెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న కూటమి పార్టీలు ఒక గొప్ప వ్యక్తిని విమర్శిస్తుంటే ఈ విషయంపై ఎందుకు వారిని వివరణ అడిగేందుకు జంకుతున్నారన్నారు. విద్యుత్ చార్జీల పెంపును ప్రభుత్వం విరమించాలన్న డిమాండ్ తో ఈ నెల 27 న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన వైఎస్ఆర్ సిపి పోరుబాటను విజయవంతం చేయాలని ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వైఎస్ఆర్ సిపి నాయకులతో కలసి విద్యుత్ ఛార్జీల పెంపుపై వైఎస్ఆర్ సిపి పోరుబాట పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు రాయచోటిలోని ఏపిఎస్ పిడిసిఎల్ ఎస్ ఈ కార్యాలయం వద్ద ప్రజల తరపున నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాయచోటి పట్టణంలోని ఎస్ ఎన్ కాలనీ వైఎస్ఆర్ సిపి కార్యాలయం నుంచి ప్రజలతో కలిసి ర్యాలీగా వెళ్లి కరెంట్ ఛార్జీలు తగ్గించాలని విద్యుత్ అధికారులకు వినతి పత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమాన్ని నియోజక వర్గంలోని ప్రజలు, వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, రామాపురం జెడ్ పిటిసి మాసన వెంకటరమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హరూన్ బాష,మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సాదక్ అలీ, రియాజుర్ రెహమాన్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, మాజీ కో ఆప్షన్ సభ్యులు జాఫర్ అలీ ఖాన్, జిఎండి ఇర్షాద్, అబుజర్, నవాజ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

పీలేరు పంచాయతీకి వచ్చే ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలి

విశాలాంధ్ర–పీలేరు: పీలేరు పంచాయతీకి వచ్చే ప్రతి సమస్యను పంచాయతీ సిబ్బంది అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా దృష్టి సారించాలని పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సర్పంచ్ చాంబర్లో అధికారులతో కార్మికులతో వార్డు సభ్యులకు ఆయన సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా హబీబ్ మాట్లాడుతూ ఇటీవల వరుసగా వస్తున్న వాయుగుండం ప్రభావం వల్ల తుఫానుల వల్ల పీలేరు పట్టణంలో ఎక్కడికక్కడ చెత్త మురికినేటి కాలువలను పేరుకుపోయిన చెత్తాచెదారాలను పారిశుద్ధ్య కార్మికులు చిత్తశుద్ధితో తొలగించాలని అలాగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు వైద్య సిబ్బందితో కలిసి పలు వార్డులలో డ్రైనేజీ ల వద్ద బ్లీచింగ్ పిచికారి చేసి చల్లాలని ఆయన సూచించారు అలాగే పీలేరు పట్టణంలోని దేవాలయాలు మసీదులు చర్చిలలో ముఖ్యమైన ప్రాంతాలలో బ్లీచింగ్ ప్యాకేజిలను ఆయన పారిశుద్ధ కార్మికులచే సరఫరా చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ స్టాఫ్ జూనియర్ అసిస్టెంట్ చంద్ర కళ బిల్లు కలెక్టర్స్,దీపిక, మోహిత్ కృష్ణ,అసిస్టెంట్ బిల్లు కలెక్టర్స్ రవి, శీను, గురు, కిషోర్, దాదావల్లి, వార్డుమెంబెర్స్, శ్రీనాథ్ రెడ్డి, అభిద్,నచిన్ ఏ ఖాదర్,పీక్కు రమణ,అభిద్,ఫర్మాష్ ఎంపీటీసీ జైపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.

గీతాంజలిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్థానిక గీతాంజలి హైస్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో క్రిస్మస్ తాత వేషధారణలు చిన్నారులు తెల్లటి వస్త్రాలు ధరించి ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నట్లు చైర్మెన్ శ్రీయా రెడ్డి పేర్కొన్నారు.

ఘనంగా మొదటి అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

విశాలాంధ్ర– పీలేరు : షీ దివ్య యోగ విద్యాలయం నూతన బ్రాంచ్ కోటపల్లి రోడ్డులో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని వి.ఎస్.ఎన్ విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులకు ధ్యానం పై అవగాహన కలిగించి ధ్యానం వలన కలిగే లాభాలను గురించి వివరించి విద్యార్థిని విద్యార్థులకు ధ్యానం చేయించడం జరిగిందని షీ సంస్థ అధ్యక్షురాలు యోగ తెరపిస్ట్ డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి షీ సంస్థ న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వి.ఎస్.ఎన్ సిద్ధార్థ నుండి పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏవిధంగా జరుపుకుంటామో అదేవిధంగా డిసెంబర్ 21ని అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం గా ఐక్యరాజ్యసమితి ప్రకటించడం చాలా హర్షనీయం అని శ్రీమతి పీవీఎస్ లక్ష్మి తెలియజేశారు.

విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలి : మున్సిపల్ వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు:కొత్తపల్లె పంచాయతీలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని మున్సిపల్ వైస్చైర్మెన్ బంగారు రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తపల్లె పంచాయతీలోని ఖాదర్బాద్లో స్మశానం 20ఏళ్లుగా పనులు చేస్తూనే ఉన్నారని, 1.37 సెంట్ల లెవలింగ్కు రూ.45లక్షలు డ్రా చేసి ఆ డబ్బును వాడుకున్నారన్నారు.పోలీసులు దీనిపై నోటీసులు వచ్చారని, అక్కడికి పోతే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వస్తుందని చెప్పారని తెలిపారు. స్మశానానికి అభివృద్ధి కోసం రూ.40లక్షలు డ్రా చేశారని స్మశానంకు అంత ఖర్చు అవుతుందా అని ప్రశ్నించారు. పేద ప్రజలు పన్నులు కట్టిన డబ్బులను సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి వాడుకున్నారని విమర్శించారు. ఎక్కడ చిన్న అభివృద్ధి కూడ జరగలేదని డబ్బులు మాత్రం స్వాహా చేశారని అన్నారు.

జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని కడప జిల్లా స్థాయిలో చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణా రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ భూమిరెడ్డి వెంకట సుబ్బయ్య, అధ్యాపకులతో కలిసి ఆయన పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ జనవరి 07వ తేది జూనియర్ కళాశాల ఆవరణంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 15సంవత్సరాల లోపు విద్యార్థులకు జూనియర్స్ విభాగం కింద స్వామి వివేకానందుడి ముఖ చిత్రంను, 30సంవత్సరాల లోపు యువతకు సీనియర్స్ విభాగం కింద ప్రకృతిని కాపాడుకోకపోతే భవిష్యత్తులో జరగబోయే పరిణామాలు అనే అంశాల మీద చిత్రాలు వేయవలసి ఉంటుందన్నారు. ప్రతి విభాగంలో ప్రధమ బహుమతి రూ.5116, ద్వితీయ బహుమతి రూ.3116, తృతీయ బహుమతి రూ.2116లతో పాటు ప్రశంసా పత్రం, జ్ఞాపిక, వివేకానందుడి సాహిత్యం అందజేస్తామన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్, వివేకానందుడి సాహిత్యం అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు తమ పేర్లను నమోదు చేసుకొనుటకు 88972 92237 అనే నంబరుకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కిశోర్, నర్సింహులు, చంద్ర ఓబుల్ రెడ్డి, జ్యోతి, సంస్థ ప్రతినిధులు టి.వెంకట సురేష్, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్త ,ఆయా పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి :లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోనీ అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు సీడీపీఓ పద్మావతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనంతపురం ఈడిగపల్లి అంగన్వాడి సహాయకురాలు (ఓసి), రామాపురం మండలంలోని బాలి రెడ్డిగారి పల్లి అంగన్వాడి కార్యకర్త (ఓసి) , ఏకిలపల్లి అంగన్వాడి సహాయకురాలు (బిసి), గాలివీడు మండలం కరీంరెడ్డిగారిపల్లె అంగనవాడి కార్యకర్త (ఓసి), పెడబల్లి మినీ అంగన్వాడి కార్యకర్త (ఓసి), పక్కిరరెడ్డిగారి పల్లి సహాయకురాలు (ఓసి),ఆరివీడు గాండ్లపల్లి సహాయకుల (ఓసి) ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హులైన అభ్యర్థులు అర్హత ధ్రువపత్రాలతో ఈ నెల 24 తేదీ నుండి జనవరి 2 తేదీ లోపు తమ కార్యాల యానికి దరఖాస్తులు అందజేయాలని ఆమె తెలిపారు.

సుధాకర్ యాదవ్ తండ్రిని పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - రాయచోటి :పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో నివాసం ఉంటున్న సుధాకర్ యాదవ్ తండ్రిని మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎస్ఎన్ కాలనీలోకి వెళ్ళగానే అక్కడ ప్రజలు పలు సమస్యలపై మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు.సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్ పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోదాము నుంచే తరలిపోతున్న రేషన్ బియ్యం..అధికారి, ఆపరేటరే కీలకం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు, జమ్మలమడుగు రోడ్డులో గల ఎంఎస్‌పీ గోడౌన్ నుండే రేషన్ బియ్యాన్ని నల్ల బజారుకు తరలిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని అక్కడ పనిచేస్తున్న అధికారి, ఆపరేటర్ ఏకమై డీలర్లతో మంతనాలు జరిపి గోడౌన్ నుండే బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు లారీల ద్వారా తరలిస్తున్నారు. డీలర్లకు కొంతమందికి బియ్యం కాటా కూడ తక్కువ ఇస్తున్నారని కొంతమంది డీలర్లు వాపోతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే డీలర్లను సైతం మేలు ఇలాగే చేస్తాము ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని హుకుం జారీ చేస్తున్నారు. ఒక్కొక్క డీలరుకు 2కేజీల 600గ్రాములు తక్కువ ఇస్తున్నారని బలంగా ఆరోపణలు ఉన్నాయి. పేదలకు పంపిణీ చేయాల్సిన బియ్యం దాదాపు 1000క్వింటాల్లు నల్ల బజారుకు తరలిపోతుంటే ఉన్నతాధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటే అధికారులకు తెలిసి జరుగుతున్నదా లేదా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా ఇదే గోదాములో పని చేస్తున్న రేషన్ బియ్యాన్ని తలరించడంలో దిట్ట అని కొందరు డీలర్లు తెలిపారు. ఏదిఏమైనప్పటికి ప్రభుత్వాలు మారిన అక్రమ రేషన్ బియ్యాన్ని తరలింపుకు అడ్డుకట్ట వేసే వారు లేకపోవడం ఆ అధికారి, ఆపరేటర్ వ్యవహారం గుట్టుగా సాగిస్తున్నారు. జిల్లా అధికారులు ఈ అక్రమ బియ్యం రవాణాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా శ్రీ చైతన్య హైస్కూల్,వేంపల్లిలో ప్రీ-క్రిస్మస్ సంబరాలు

విశాలాంధ్ర-వేంపలి :వేంపల్లి చైతన్య హై స్కూల్‌లో ఈరోజు ప్రీ-క్రిస్మస్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు సాంటా క్లాజ్ గెటప్స్ మరియు వివిధ వేషధారణల్లో పాల్గొని తమ ప్రత్యేకతను ప్రదర్శించారు. వారు ఇచ్చిన అద్భుతమైన ప్రసంగాలు మరియు ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. క్రిస్మస్ సందర్భంగా ఆనందాన్ని పంచుతూ ప్రత్యేకంగా కేక్ కట్ చేశారు. పాఠశాల చైర్మన్ లిలిబి. చక్రపాణి రెడ్డి గారులిలి పాల్గొని, ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది.

సన్రైజ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత తండ్రి మరణం

మాజీ ఎమ్మెల్యేలు, వైకాపా నేతల నివాళి

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం :మండల పరిధిలోని టీ చౌదరి వారి పల్లె గ్రామానికి చెందిన సన్రైజ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత విజయభాస్కర్ రెడ్డి తండ్రి అంకిరెడ్డిపల్లి ఓబుల్ రెడ్డి 85 అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన సొంత చౌదరివారిపల్లె గ్రామానికి మృతదేహాన్ని తరలించడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కమలాపురం మాజీ శాసనసభ్యులు, పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డితో పాటు మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి, రఘు రామిరెడ్డి, బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులు, ముత్యాల రామ గోవింద్ రెడ్డి, బ్రహ్మంగారిమఠం, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఎంపీపీ చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి, సోమిరెడ్డి పల్లె మాజీ సహకార పరపతి సంఘం చైర్మన్, నేలటూరి సుబ్బారెడ్డి హాజరయ్యారు ఓబుల్ రెడ్డి మృతదేహానికి పూలమాల లేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకిరెడ్డిపల్లి ఓబుల్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేశారని కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడం బాధాకరమని అన్నారు ఓబుల్ రెడ్డి భార్యను కుమారులు, సన్రైజ్, సూపర్ స్పెషాలిటీహాస్పిటల్అధినేత, విజయభాస్కర్ రెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డిని పరామర్శించారు.

శ్రీ ఈశ్వరి మహాదేవి ఆలయానికి రూ.10 లక్షలు : తెదేపా నేత కానాల మల్లికార్జునరెడ్డి

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఈశ్వరి మహాదేవి ఆరాధన గురుపూజ మహోత్సవము భాగంగా అమ్మవారి ఉత్సవాలలో ప్రత్యేకంగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రేకలకుంట పంచాయతీ డి,అగ్రహారం గ్రామానికి చెందిన కానాల మల్లికార్జునరెడ్డి, ఆయన సతీమణి కానాలమాధవిరెడ్డి శ్రీ ఈశ్వరీమహదేవి,235, ఆరాధన గురు పూజ మహోత్సవంలో పాల్గొని సాముహిక కుంకుమార్చన శాంతి హోమం దీక్షాలంకరణ ఉత్సవములో, పాల్గొన్నారు అమ్మవారి ఆలయ అభివృద్ధికి 10 లక్షల రూపాయలను ఆలయ మఠాధిపతులు శివకుమార్ స్వామి, వారి దేవస్థానం అభివృద్ధి 10 లక్షలునిధులను కేటాయించారు తో వారిని మఠాధిపతులు దంపతులు పూలమాలతో సాలలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు వెల్లటూరు సాంబ శివారెడ్డి, పూజ శివ యాదవ్ లగసాని గంగరాజు సుధాకర్ యాదవ్ నాగయ్య యాదవ్ రేకలకుంట టిడిపి యువ నాయకులు శివ యాదవ్, పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి :విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించినప్పుడే అన్ని విధాల ఆరోగ్యకరంగా ఉంటారని హెల్త్ సూపర్వైజర్ మనీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎస్సీ బాలికల వసతి గ్రహంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. బాలికలకు రక్త పక్షలు పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోర్ బాలికలు పీరియడ్స్ సమయంలో జాగ్రత్తలు పాటించాలని, జాగ్రత్తగా స్నానాలు ఆచరించి హారిక సూత్రాలు పాటించాలన్నారు. మన చుట్టూ పరిసరాలను శుభ్రం చేసి , మనం కూడా శుభ్రంగా ఉండాలని ఆహారం చేసేటప్పుడు చేతులు శుభ్రం చేసుకొని ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ సావిత్రి, విద్యార్థులు, పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు మండలం దేవగుడి గ్రామంలోని తన స్వగృహం నందు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ 11 మంది లబ్దిదారులకు రూ.17 లక్షల చెక్కులను అందించామన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని రాష్ట్రంలోని పేద మధ్యతరగతి ప్రజలకు చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అలాంటివారి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అమలు చేస్తున్నారని దీనివలన అర్హులైన ప్రతి ఒక్కరికి ఎంతో ఖరీదైన వైద్యం అయినా సరే అందించి వారి ప్రాణాలను నిలబెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-గాలివీడు: భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులని తహసీల్దార్ భాగ్యలతలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పూలికుంట, పందికుంట గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.భూ వివాదాలు, సరిహద్దు, మ్యుటేషన్, ఆక్రమణలు,తదితర సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు.రైతులు పూర్తిస్థాయి భూ రికార్డులతో ఫిర్యాదు చేసి సమస్యలను పరిష్కరించు కోవాలన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచులు పార్థసారథి రెడ్డి, నారాయణ , ఎంపీటీసీ చంద్ర ప్రకాశ్ రెడ్డి, ఆర్ ఐ బాలాజీ, వీఆర్వోలు భార్గవ్,జయన్న సెక్రటరీ వెంకటేశ్వర్లు, ఎండోమెంట్ అధికారి బలరాం, మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ, టిడిపి నాయకులు నాగేశ్వరరావు, యువగళం సభ్యులు సాయి ప్రసాద్ రెడ్డి, బూత్ కన్వీనర్ శివశంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ లు వీరాంజనేయులు, మహేశ్వర రెడ్డి డీలర్లు టోపీవలి,రెడ్డెప్ప రెడ్డి,టీడీపీ నాయకులు కొండారెడ్డి, గోపాలయ్య, ఫారెస్ట్, రిజిస్ట్రేషన్ అధికారులు, సిబ్బంది బేబి,సోని, గణేష్ పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు,అంగన్వాడీ సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లక్కిరెడ్డి పల్లె సీడీపీఓ వై.పద్మావతి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గాలివీడు పట్టణ పరిధిలో పక్కీరారెడ్డి గారి పల్లె అంగన్వాడీ సహాయకురాలు-ఓ.సీ.,గోరాన్ చెరువు గ్రామం కరిమిరెడ్డి గారి పల్లె అంగన్వాడీ కార్యకర్త-ఓ.సీ.,అరవీడు కస్బా అంగన్వాడీ సహాయకురాలు-ఓ.సీ. గొండ్లపల్లె అంగన్వాడీ సహాయకురాలు- ఓ.సీ(యకనమి కల్లీ వీకర్ సెక్షన్),సీసీ పల్లె గ్రామం పెద్దపల్లె మినీ అంగన్వాడీ కార్యకర్త-ఓ.సీ కేటగిరీల్లో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులు డిసెంబర్ 24 నుండి జనవరి 2 వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పది పాసై 18 సం. నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు వారు అర్హులన్నారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ సోనీ,తదితరులు పాల్గొన్నారు.

మానవాళిని సన్మార్గంలో నడిపించిన ఏసుప్రభు

సెమీ క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు మాధవి రెడ్డి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : ప్రేమ, శాంతి, దయాగుణం కలిగి నసమస్త మానవాళిని సన్మార్గంలో నడిపించడానికి ఏసుప్రభు జన్మించారని ప్రభుత్వ విప్ మరియు శాసన సభ్యురాలు మాధవి రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశాహాల్లో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శాసన సభ్యురాలు మాధవి రెడ్డి మాట్లాడుతూ ప్రేమ, శాంతి, దయాగుణం కలిగి నసమస్త మానవాళిని సన్మార్గంలో నడిపించడానికి ఏసుప్రభు జన్మించారని ఆయన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ప్రభుత్వపరంగా నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేయడం జరుగుతుందని సమాజానికి తోడుగా అండగా ప్రజా సేవ చేసే విధంగా, నమ్మకాలకి, విశ్వాసాలకు అనుగుణంగా ఉంటుందని చెప్పారు. గత ప్రభుత్వం లో ఎక్కడ కూడా ఎప్పుడు కూడా ప్రభుత్వపరంగా పండుగలు చేయలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను జరపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఇమ్రాన్, క్రైస్తవ మత పెద్దలు శామ్యూల్, విజయ భాస్కర్, ప్రభుదాస్, జాన్,మహేష్, టిడిపి ఎస్టి సెల్ నాయకులు రమేష్ రెడ్డి, అధికారులు, ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ సౌలభ్యాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి: వినియోగదారులు వర్చువల్ విచారణ లు, డిజిటల్ సౌలభ్యాలను వినియోగించుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రఘురాం పేర్కొన్నారు. మంగళవారం ఉదయం అన్నమయ్య జిల్లా, రాయచోటి లో జాతీయ వినియోగదారుల దినోత్సవం - 2024 ను సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి సారిగా వినియోగదారుల రక్షణ చట్టం డిసెంబర్ 24,1986 నాడు చట్టరూపం దాల్చిందని, అనం తరం వినియోగదారుల రక్షణ చట్టం - 2019 ని 20 జూలై 2020 నుండి అమలులోకి తెచ్చిందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా వినియోగదారులకు సత్వర న్యాయాన్ని పొందడానికి వారి సమస్యలను పరిష్కరించడానికి నిబంధనలు తీసు కొచ్చారని పేర్కొన్నారు. ఈ వర్చువల్ విచారణ పద్ధతి వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, వినియోగదారులు న్యాయస్థానాలు ఉపయోగించే వర్చువల్ పద్ధతి ద్వారా వారి సమస్యలకు పరిష్కారం పొందగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.

ధ్వజారెడ్డికి నియోజకవర్గంలో కీలక బాధ్యతలు

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అధ్వర్యంలో పార్టీ వీర విధేయుడుగా పని చేస్తూ అందరిని సంఘటితం చేసి ఆదరించే స్వభావం, ఆకట్టుకునే మనస్తత్వం మంచి మనసున్న వైసిపి నాయకులు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి కి నియోజకవర్గంలో కీలక బాధ్యతలు అప్పజెప్పనున్నట్లు సమాచారం.ఈ విషయం జగన్ దృష్టికి కూడ వెళ్లినట్లు టౌన్ లో అక్కడక్కడ చర్చలు కొనసాగుతున్నాయి. కీలక బాధ్యతలపై త్వరలో స్పష్టత రానున్నట్లు సమాచారం.వైసిపి పార్టీ ఓటమి తర్వాత కొంత మంది నాయకులు పార్టీ కార్యాలయానికి రావడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.2024 ఎన్నికలలో కూటమి గాలిలో కూడ వైసిపి ఓట్ల శాతం సాధించడానికి కృషి చేశారని జగన్ గుర్తించినట్లు సమాచారం.ధ్వజారెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకీ వీర విధేయుడుగా పని చేస్తున్నారని ఆయన సేవలు పార్టీ అధిష్టాన వర్గం గుర్తించినట్లు తెలిసింది.పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటూ దిశానిర్దేశం చేస్తూ ముందుకు దూసుకు పోతున్న సమయంలో ధ్వజారెడ్డి కి నియోజకవర్గంలో కీలక బాధ్యతలు అప్పజెప్పి పార్టీని బలోపేతం చేయనున్నట్లు తెలుస్తోంది.పార్టీ కార్యాలయానికి ధ్వజారెడ్డే దిక్కయ్యారని చర్చలు బలంగా వినిపిస్తున్నాయి. కార్యకర్తల సమస్యలు సావధానంగా వింటూ పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు.

పరిష్కారం మార్గం కోసమే రెవెన్యూ సదస్సులు: చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట మండలం పెద్దకారం పల్లె నందు పర్యటిస్తూ రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ఎంతోమంది రెవెన్యూ సమస్యలు పరిష్కారం కాక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, అటువంటి వారి సమస్యలను గ్రామంలోకి వచ్చి ఆ సమస్యకు పరిష్కారం, మార్గం చూపేలా రెవెన్యూ సదస్సులు ఉపయోగపడతాయని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగప రుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు,పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయదేవి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,మాజీ సర్పంచ్ దొరబాబు,యువ నాయకులు హస్తివారిపల్లె రామ్మోహన్, తేజాల ఆనంద్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి టిడిపి నేతలవినతి

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: ఒంటిమిట్ట సిద్దవటం మండలాల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డికి మంగళవారం టిడిపి నాయకులు రాష్ట్ర కల్లుగీత కార్మిక శాఖ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య విజ్ఞప్తి చేశారు. కడప విమానాశ్రయంలో ఈ మేరకు మంత్రికి వినత పత్రం అందించారు సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రేమ, కరుణ, శాంతికి ప్రతిరూపం క్రిస్మస్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రేమ, కరుణ, శాంతికి ప్రతి రూపం క్రిస్మస్ అని ప్రతి ఒక్కరు క్రీస్తు సూక్తిని పాటిం చాలని మాజీ ఎమ్మెల్యే వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్ మస్ అని దైవ కుమారుడి త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టు కోవాలని లోక రక్షకుడైన ఏసు ప్రభువు రాష్ట్ర ప్రజలందరి పైన తమ చల్లని దీవెనలు అందించాలని కోరుకుంటు న్నానన్నారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలకు, క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

రెవెన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-కలసపాడు: మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించడం మే రెవెన్యూ సదస్సులు ముఖ్య ఉద్దేశం అని తహసీల్దార్ మధురవాణి తెలిపారు మంగళవారం ఎగువ తంబళ్ల పల్లె గ్రామపంచాయతీ లోరెవిన్యూ సదస్సులో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆమే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రైతులు కు సంబంధించి ఏ సమస్యలు ఉన్నా తన దృష్టి కి తీసుకొని రావాలని ఆమే కోరారు. ప్రతి ఒక్క రైతు భూ సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల కోసం రెవిన్యూ యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటు లో ఉండి రైతులకు లబ్ధిదారులకు ఎల్ల వేళలా సహాయ సహకారం అందించేందుకు క్రృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సింధుజ, సర్వేయర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.